షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 334 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 7 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# వాళ్ల వెన్నులో వణుకుపుట్టాలి



- సీఎం రేవంత్ మాస్ వార్నింగ్
- పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నాం
- డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలి
- పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలి
- ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తాం

హైదరాబాద్

తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ అరికడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ రవాణాదారులు తెలంగాణ రావాలంటే భయపడాలని హెచ్చరించారు. డ్రగ్స్‌పై కాలేజ్‌లు, స్కూళ్లలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్ పట్ల పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు చేస్తున్నామని తెలిపారు. పోలీస్, ఫైర్ శాఖల్లో 15 వేలమందికి నియామక పత్రాలు అందజేసినట్లు వివరించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని హెచ్చరించారు. టీజీన్యాబ్‌కు డీజీ స్థాయి అధికారిని నియమించామని - మిగతా3లో



## కేసీఆర్ హయాంలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైంది
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అన్నికూలల అభివృద్ధికి పునాదులు పడుతున్నాయి

సూర్యాపేట

కాంగ్రెస్ హయాంలోనే విద్యావ్యవస్థ పటిష్టమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇవాళ (శుక్రవారం) చిలుకూరు మండలం సీతారామపురంలో రూ.300 కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శంకుస్థాపన చేశారు. అలాగే దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

### దేశంలోని సమస్యల పరిష్కారానికి భారత రాజ్యాంగం ఒక్కటే దిక్కు : ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం అనగారిన వర్గాల కోసమే మాత్రం కాదు.. సకల వర్గాల అభ్యున్నతికి ఆయన శ్రమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన జెఎన్టీయూ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి సభలో ప్రసంగించారు.

ఆయన కేవలం దళితులు ,గిరిజనలు, అణగారిన వర్గాల కోసమే పని చేశారని చిత్రించడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు అది సరైనది కాదు అన్నారు. ఆయన కృషి ద్వారానే అందరికీ సమానంగా ఓటు హక్కు లభించింది అన్నారు. ఓటు హక్కు లేకపోతే ఏ - మిగతా3లో



## సివిల్ సర్వీస్ అభ్యర్థుల నిరసన.. పోలీసులు లాఠీచార్జ్

- ఈ పరీక్షలో మార్పులు చేయవద్దు
- పాతపద్ధతిలోనే నిర్వహించాలని డిమాండ్
- 70వ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను నార్మలైజ్ చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆందోళన
- గతంలో మాదిరిగానే పరీక్షా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్

## సర్కార్‌కు ఊరట

- గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదన్న సుప్రీంకోర్టు
- గ్రూప్-1 రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- పిటిషనర్లు క్వాలిఫై కానందున మెయిన్స్ వాయిదా అవసరం లేదన్న కోర్టు
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



ఢిల్లీ

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్ధమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన - మిగతా3లో



## భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్.. దాడి కోసమేనా..

- బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం
- బంగ్లాదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత
- బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ టీబీ-2 కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమే

## మున్సిపల్ ఆఫీస్ కు కూత వేటు దూరంలో అక్రమ నిర్మాణం చోద్యం చూస్తున్న అధికారులు

అంతా ఏసిపి ప్రతాప్ మాయే అంటున్న స్థానికులు.

ఏసిపి ప్రతాప్ బడా బాబుల అక్రమ నిర్మాణాల జోలికి వెళ్ళడంట

బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోమని ఉచిత సలహాలు

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 06** మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణం జరుగుతుందంటే ఆ అక్రమ నిర్మాణ దారులకు అధికారులు ఏ విధంగా సహకరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎల్బీనగర్ సరూర్ నగర్ సర్కిల్ లలోని పలు డివిజన్ లో ఏసిపి ప్రతాప్ అండదండలతో అక్రమ నిర్మాణ దారులకు రెచ్చిపోతున్నారు. ఎసీపీ ప్రతాప్ అండదండలు మాకు ఉన్నన్ని రోజులు ఎన్ని అక్రమ నిర్మాణాలు చేసుకున్న ఏమి కాదులే అన్న ధీమాతో జి ప్లస్ టు అనుమతులు తీసుకొని నాలుగు ఐదు అంతస్తులు ఎలాంటి సెట్ బ్యాకు లు లేకుండా నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానికులు ఏసిపి ప్రతాప్ లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తు కక్కుర్తి పడుతున్నాడు ఏంటి అని విమర్శిస్తున్న స్థానిక ప్రజలు. కిందిస్థాయి సిబ్బంది చైన్ మేన్ లకు ఫిర్యాదులు చేస్తే మాకు ఏం తెలియదు అంతా మా ఎసీపీ సార్ నే అడగండి అంటూ, మా ఏసిపి సార్ చెప్తేనే అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుంటాం అంటూ బుకాయిస్తున్నారు. బయట కలరు వేసుకొని లోపల పని చేసుకొండి అని, మేము నోటీసులు ఇస్తే కోర్టు ద్వారా స్టే తెచ్చుకొని పని చేసుకోమని ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఎసీపీ ప్రతాప్ నిజాయితీగా డ్యూటీ చేస్తే ఎల్బీనగర్ సరూర్ నగర్ సర్కిల్ లలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగవని, ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు గండి పడకుండా కాపాడొచ్చని, కొందరు



అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ఏసీపీ ప్రతాప్ కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు



# ప్రపంచానికి ఆదర్శప్రాయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 6 :** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవ మరువలేనివని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆయన చూపిన ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతుందని ఇది ప్రపంచానికి ఆదర్శమని అన్నారు.
సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమానత్వం తో జీవించాలని రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించిన ఆ మహానుభావునికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం రాజ్యాంగాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను గమనిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మసూద్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల ప్రతాపరెడ్డి నర్సంపేట కిసాన్ సేల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న మాజీ వార్డ్ నెంబర్ మెరుగు సాంబయ్య నర్సంపేట అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ పట్టణ ఉపాధ్యక్షుడు కాట రఘు పట్టణ కార్యదర్శి ఓర్సు సాంబయ్య మోటం రవికుమార్ లకార్స్ రమేష్ పొన్నం నరసింహారెడ్డి ఓర్సు శ్రీనివాస్ రామగొని శ్రీనివాస్ గిరగాని రమేష్ మహమ్మద్



బాబా బీరం భరత రెడ్డి దండం రతన్ కుమార్ బిట్ల మనోహర్ ఉత్తమ్ కుమార్ అప్పల శ్రీకాంత్ దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారు: రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి షణ్ముఖ వెలుగు ప్రతినిధి డిసెంబరు 06:** శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ సూపరింటెండెంట్ కు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కాని 6 గ్యారెంటీ లు 66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా ప్రభుత్వ వైఫల్యాలను అమలు కాని హామీలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దె నెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు. 6 గ్యారెంటీ లు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచుకోలేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీ లు, కొత్త పెన్షన్ లు, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్,బీడీ కార్మికుల పెన్షన్ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు,ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. రైతులకు రైతు బీమా అన్నారు, పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టుకొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒకరోజు ప్రజలు సరైన తీర్పిస్తారని మొన్న కెసిఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు,మణి భూషణ్,టాక్ సభ్యులు బుచ్చిరెడ్డి, నాగులు గౌడ్ , మహిపాల్ రెడ్డి,ఎల్లేష్ రామ్ రెడ్డి, మాణిక్,శ్రీధర్ గౌడ్, భూపాల్ రెడ్డి, నరసింగరావు , ఆంజనేయులు సాగర్ , నరసింహ చారి, గోపాల్ రావు,



సీతారామరాజు, రాజేష్ గౌడ్ రమణయ్య, లక్ష్మణ్, మహేష్ ,అజిత్, చంద్రశేఖర్ యాదవ్, శివ సింగ్ , వీరు యాదవ్, శాంతి భూషణ్, కోటేశ్వరరావు రవి గౌడ్ , జితేందర్, శ్రీనివాస్ యాదవ్, విజయేందర్, పవన్ యాదవ్ , అరవింద్ జితేందర్ పద్మ ,మేరీ వరలక్ష్మి, విజయలక్ష్మి, జ్యోతి,అనూష, క్రాంతి ,కృష్ణ దాస్ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 06:** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి పౌరుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని, యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బెరికి లక్ష్మన్న శివ సాయి,గ్రామ నాయకులు గొడుగు పెద్ద ఎల్లస్వామి దాది రాముడు గొల్ల వెంకటయ్య,రాంపోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## హుజూరాబాద్ లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 06:** హుజూరాబాద్ బస్ స్టాండ్ లో ఉన్న అంబేద్కర్ చిత్ర పటానికి హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యం లో పూల అలంకరణ తో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వి రత్నం రామచంద్రం రవీందర్ వి భాస్కర్ వి ప్రభాకర్ వసంత్ సమ్మయ్య మల్లయ్య తో పాటు ఆర్టీసీ ఉద్యోగులు ఎస్ టిఐ సారయ్య సూపర్వైజర్ సాయి చరణ్, ఎల్లయ్య ఎంవీ రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన నిజాం పేట్ డిప్యూటీ మేయర్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 06:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబాశివా రెడ్డి, దశరథ్, బిక్షపతి, ముత్యాలు,శివ నాగ శ్రీనివాస్ వెంకట స్వామి మహిళా నాయకులు



స్వర్ణ కుమారి సరస్వతి మణి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వసుధ హాస్పిటల్ సౌజన్యంతో స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబరు 06 :**కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాంతంలో గల బేడ బుడగ సంఘం లో వసుధ హాస్పిటల్ సౌజన్యం తో 5 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ పేర్ల సత్యం ఆధ్వర్యంలో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ తాటి పాముల సింధు చే 96 మంది స్త్రీలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్త్రీల ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన డాక్టర్ సాంబారి అశోక్, డా. శివకుమార్, డా. ప్రవీణ్, టెంట్ హౌజ్ చందు స్వామి కౌన్సిలర్ పేర్ల సత్యం కు వసుధ హాస్పిటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.



## తూర్పు రమేష్ ను అభినందించిన బైరి విశ్వనాథం గౌడ్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 06:** ఆల్ ఇండియా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ చేతుల మీదుగా తూర్పు రమేష్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియామక పత్రాన్ని అందుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తూర్పు రమేష్ యొక్క సేవా భావాన్ని సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకిత భావాన్ని గుర్తించి రాష్ట్ర కమిటీలో బాధ్యతను అప్పగించారు. ఈ సందర్భంగా తూర్పు రమేష్ ను యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి జర్నలిస్ట్ బైరి విశ్వనాథం గౌడ్ అభినందించారు.




## కొలనుపాకలో అంబేద్కర్ కు ఘన నివాళులు

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 06:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక లో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. మహనీయుని ఆశయ సాధన కోసం అందరు మంచి జ్ఞానాన్ని పొందాలని దానికి చదివే ప్రామాణికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు తుంగ కుమార్ బల్లెపు సంపత్ కుమారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ రాజు వెంకటేశ్వర రాజు మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య మామిడాల సోమయ్య గాదె సోమిరెడ్డి డాక్టర్ బైరి రమేష్ మామిడాల నరసింహులు చాడ రాజు పుప్పాల మహేష్ జంగా రవి తోడేటి నరేందర్ మద్దెల సురేష్ బల్లెపు శ్రీకాంత్ మద్దూరు సత్తయ్య చెవుల అరవింద్ చెవుల శివ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టి వై జె ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు

**షణ్ముఖ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబరు 6:** కవుటూరు వెంకటరమణ పద్మజ దంపతుల కూతురు శ్రీ లాస్య కు వెంకట్ సుషేన్ తో వివాహం హైదరాబాదులోని జలవిహార్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు జూపూడి లీల వెంకట సుబ్బారావు వారి బంధు మిత్రులు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వధూవరులను ఆశీర్వదించారు.



## బాబ్జీ రావును పరామర్శించిన బండి రమేష్



**శేరిలింగంపల్లి షణ్ముఖ వెలుగు ప్రతినిధి డిసెంబరు 06:** మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీ రావును గురువారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పరామర్శించారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సీఈఓ. యోబు ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితి లేదని బాబ్జి కోలుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను రమేష్ పరామర్శించారు. తమ ఆసుపత్రిలో అన్ని వైద్య విభాగాల్లో అతి తక్కువ ఖర్చు కే వైద్య సేవలు అందిస్తున్నట్టు ఈ సందర్భంగా యోబు రమేష్ కు వివరించారు. ఆసుపత్రి డాక్టర్ కమలాకర్ తో రమేష్ సమావేశ మయ్యారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు శివ చౌదరి బచ్చు మల్లి రమణ మధు నలిని కాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెంట ప్రణయ్

కొమిరెడ్డి కరంచంద్ కు అత్యంత సన్నిహితుడు పెంట ప్రణయ్

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబరు 06:** ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బరిలో దిగిన అభ్యర్థుల మధ్య హోరా హోరీగా జరిగిన పోటీలో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెంట ప్రణయ్ ఘనవిజయం సాధించారు. నియోజకవర్గంలో నువ్వా నేనా అన్నట్లు జరిగిన రసవత్తర పోరులో తన సమీప ప్రత్యర్థి పై 632 ఓట్ల ఆధిక్యంతో పెంట ప్రణయ్ తేజ గెలుపొందారు. ఈ సందర్భంగా గురువారం మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో పెంట ప్రణయ్ మాట్లాడారు. తనను అత్యధిక ఓట్లతో గెలిపించిన ఓటర్ మహాశయులకు అలాగే తనను ప్రోత్సహించి తన విజయానికి కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఎదుగుదలకు తోడ్పాటు నందిస్తూ, నిరంతరం తన శ్రేయస్సును కోరే స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క కు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్టు తెలిపారు.



# ఎంఎల్ఆర్ఐటి లో విద్యార్థిని ఆత్మహత్య





**కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 06:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎంఎల్ఆర్ఐటి కళాశాలలో ఓ విద్యార్థిని ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది, వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా మైలారం కొత్త తాండా కు చెందిన బలరాం కు ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె శ్రావణి(18) దుండిగల్ లోని ఎంఎల్ఆర్ఐటి కళాశాల మెయిన్ క్యాంపస్ లో మొదట సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతూ కళాశాల హాస్టల్ లో ఉంటుంది,ఉదయం క్లాస్ కు వెళ్లాల్సి ఉండగా కడుపు నొప్పు ఉందంటూ తోటి విద్యార్థులకు చెప్పి గదిలో ఉంది, మధ్యాహ్నం క్లాస్ నుండి వచ్చిన తోటి విద్యార్థినిలు రూం కు గడియ పెట్టి ఉండగా తలుపులు కొట్టగా తెరవక పోవడంతో అనుమానం వచ్చి కళాశాల యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు, తలుపులు తెరిచి యాజమాన్యం చూడగా అమ్మాయి ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉండడాన్ని గమనించి దుండిగల్ పోలీస్ లకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు మృతదేహాన్ని సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు, దుండిగల్ సిఐ సతీష్ ను వివరణ కోరగా కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నా అమ్మా నన్ను క్షమించు అని సూసైడ్ నోట్ లభించినట్లు తెలిపారు,కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

**కళాశాల ముందు కుటుంబ సభ్యులు ధర్నా...**

కళాశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో సాయంత్రం 5.30 కళాశాలకు చేరుకున్న కుటుంబ సభ్యులు యాజమాన్యాన్ని నిలదీశారు. సిబ్బంది పొంతన లేని సమాధానం ఇవ్వటం తో కళాశాల ముందు ధర్నా చేశారు, తమ పాపా ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని ఆమెకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని, నిన్న ఫోన్ లో మాట్లాడింది అని కళాశాల నిర్లక్ష్యం వల్లే మా అమ్మాయి ఆత్మహత్య చెసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.కుటుంబ సభ్యుల ధర్నాతో కళాశాల ముందు ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది,దుండిగల్ పోలీస్ లు



కుటుంబ సభ్యులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


## శాఖ పూర్ వై గ్రామంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 06:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత దేశ తొలి న్యాయ శాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని కి ఘనంగా నివాళులు అర్పించిన కావలి గోవిందు నాయుడు. ఈ సందర్భంగా కావలి గోవిందు నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ విద్యార్థి దశ నుంచే కుల వివక్షకు గురి కావడం కుల వివక్ష పోవడానికి విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత కుల వివక్ష పోవడానికి ఎన్నో పోరాటాలు చేసి రాజకీయ ప్రవేశం చేశారని ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తప్పెట రామచంద్రయ్య నరసింహ యాదయ్య నాగరాజు గువ్వల గోపాల్ డీలర్ సహదేవుడు గొల్ల రామకృష్ణ సంద చెన్న కేశవులు జక్కుల గోవిందు పుట్ట తిరుపతయ్య ఎరుకలి శాంతయ్య వాడ బలరాం తలకంటి శ్రీనివాస్ రెడ్డి దినేష్ బిముడు గొల్ల రాముడు ఎనుముల మధు తదితరులు పాల్గొన్నారు...

## పలు వివాహ శుభ కార్యాలకు హాజరైన వొడితల ప్రణవ్





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 06:** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హన్మకొండ భీమారం పొద్దుటూరి గార్డెన్స్ లో ఇజ్జిగిరి కొమురయ్య (సింగపూర్) వివాహానికి కమలాపూర్ మండలం గుండెడు గ్రామంలో నాంపెల్లి శ్రీనివాస్ కుమార్తె వివాహానికి కమలాపూర్ మండలం భీం పల్లి గ్రామంలో కుక్కల ఓదెలు యాదవ్ కుమార్తె వివాహానికి జమ్మికుంట పట్టణం రామన్న పల్లి లో మేడి పెల్లి వెంకన్న కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుక కు ఇల్లంతకుంట గ్రామంలో రంగు సదానందం గౌడ్ కుమార్తె వివాహానికి వీణ వంక మండలం,చల్లూరు స్వర్ణలత గార్డెన్స్ లో (పోతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ)రాదారపు రాంచందర్ యాదవ్ కుమారుని వివాహ వేడుకకు వీణ వంక మండలం మల్లన్న పల్లి గ్రామంలో మండల లింగయ్య కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకి దినేష్ కన్వెన్షన్ లో పూసాల చంద్రయ్య(హౌసింగ్ బోర్డ్ కాలనీ)కుమార్తె వివాహానికి హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో బైరబోయిన కుమారస్వామి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో మొలుగు రవి కుమార్తె వివాహానికి హుజురాబాద్ పట్టణంలో మాడ సందీప్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్స్ లో రామగిరి బొందయ్య కుమారుని వివాహానికి హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జన సైనికులు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబరు 06:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శుక్రవారం భారతదేశ రాజ్యాంగ కర్త అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన జన సేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు ఒడ్నాల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రామారావు మాట్లాడుతూ జన సేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అధిష్టానం శంకర్ గౌడ్ మహేందర్ రెడ్డి ఆర్కే నాయుడు రాజలింగం దామోదర్ రెడ్డి ప్రేమ్ కుమార్ జన సేన పార్టీ రాష్ట్ర వీర మహిళలు కావ్య,శిరీష ఆదేశాల మేరకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ జన సైనికులు అనిల్, సురేష్,రంజిత్, విజయ్,సాయి కృష్ణ,అభినవ్ ప్రశాంత్ శశి, రాజేందర్,సంజీవ్ అధిక సంఖ్యలో జన సైనికులు పాల్గొన్నారు

## చిరుమళ్ల ధనుంజయ్ బూత్ లలో నూతన కమిటీలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 06 :**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బిజేపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్చార్జి చిరుమళ్ల ధనుంజయ్ ఇన్చార్జి గా ఉన్న బూత్ లలో నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, బిజెపి నాయకులు వివిధ శాఖల పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ జువ్వాడి కృష్ణారావు...

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి డిసెంబరు 06 :** మెట్ పల్లి పట్టణంలోని కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన విషయంలో తప్పేముందని ప్రజల్లో ఉన్న నిజాన్ని నిక్కచ్చిగా ఎమ్మెల్యే వివరించారని తెలిపారు సీఎంని విమర్శిస్తే ఊరుకునేది లేదని బెదిరింపు రాజకీయాలు చేస్తున్న జువ్వాడి కృష్ణారావు ప్రజల్లో మీ స్థాయి ఎంత ఇప్పటి వరకు మీ మొత్తం రాజకీయాల్లో కనీసం వార్డు సభ్యులు గా కూడా ఎన్నిక కాలేరని ఎమ్మెల్యే సంజయ్ ను విమర్శించే స్థాయి మీది కాదని కనీసం ఎమ్మెల్యే సంజయ్ పేరు కూడా తీసే స్థాయి మీది కాదని అన్నారు ప్రజా పాలన అంటే ప్రశ్నిస్తే బెదిరింపులా రాష్ట్రంలో సీఎం బెదిరింపులు కోరుట్ల నియోజకవర్గంలో మీ బెదిరింపుల మీకు నియోజకవర్గం మీద చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వంలో మంజూరైన పెండింగ్ లో ఉన్న మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రి, పాఠశాలలు రోడ్లను పూర్తి చేసి మీకు ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు గడిచిన సంవత్సర కాలంలో ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీలలో రైతు భరోసా రుణమాఫీ, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహాలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్లు ఇవే కాకుండా మీరు ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారెంటీ లు అమలు చేసే దాకా ప్రశ్నిస్తూనే ఉంటామని మీ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని మీలా మేము పదవుల కోసం పాకులాడే వాళ్ళం కాదని ప్రజల సంక్షేమం కోసం కష్టపడే నాయకులమని అన్నారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎం ఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ ల పంపిణి లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో మొదటి స్థానంలో నిలిచిందని ఆ ఘనత బిఆర్ఎస్ నాయకులకే దక్కుతుందని నువ్వా మా నాయకులను విమర్శించేదని అన్నారు




ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం టిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు నాని మెండే రమేష్ పీసు తిరుపతి రెడ్డి సంగం సాగర్,ఓజ్జల శ్రీనివాస్ గారు బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం






**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 06:** నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దేశ ప్రజల కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. అహర్నిశలు కృషి చేసి మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించి సమసమాజ స్థాపనకు ఆయన పాటు పడ్డారని ఆయన సేవలను కొనియాడారు. సమానత్వం కోసం రాజీలేని పోరాటం చేశారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని గట్టిగా నినదించిన వ్యక్తి రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు పరచడమే ఆయనకు ఘనమైన నివాళి అని తెలిపారు. ప్రపంచం గర్వించే మేధావి అంబేద్కర్ ను స్మరించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోంద్ర రాములు, ప్రధాన కార్యదర్శి పల్నాటి డేవిడ్, తెరాస నాయకులు పిట్టెల నరేష్, జెల్లి మోహన్ ఈరెల్లి రవి కొంపల్లి రవి సంఘం ప్రతినిధులు రాంచెర్ల బలరాం పొడి శెట్టి కృష్ణ, విబి నరసింహ, పార్నంది నర్సింగ్ రావు, డాక్టర్ అశోక్, పల్లె నర్సింగ్ రావు, నీరుడు అంజన్ కుమార్, మాస శేఖర్, పల్నాటి కిష్టయ్య, బొల్లం లక్ష్మణ్ మారపాక సాయిలు రాంచందర్ కోంద్ర లింగుస్వామి బైలిక మహేందర్,సుక్క హరిబాబు, జ్ఞానేశ్వర్ తదితర వివిధ పార్టీల, సంఘాల నాయకులు హాజరయ్యారు.

## మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 06:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నిర్వహించిన ఆన్ లైన్ ఓటింగ్ పద్దతిలో జరిగిన ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన యువ నాయకుడు జాటోత్ సురేష్ నాయక్ ను, మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అఫ్సర్, మరిపెడ టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అజిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారంపొడి ఉపేందర్, పాషా, అమృనాయక్, సీనియర్ నాయకులు ఇస్లావతు వీరోజి నాయక్ సైదులు,లెజెండ్ పరశురాములు, బానోతు చిన్నా, ఉంగరాల రవి, చంద్రయ్య, ఇద్దయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



**– ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు.ఆగ సురేష్, భూరం సంజీవ్**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబర్:06:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కు లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి ముందు కొల్హాపూర్ మహారాజా ఆర్థిక సహకారంతో 31, జనవరి, 1920లో డాక్టర్ అంబేద్కర్ 'మూక్నాయక్' పక్ష పత్రికను ప్రారంభించి. నిమ్న కులాల పోరాటాలు, అంబేద్కర్ చేసిన ప్రసంగాలు, రచనలు ఈ పత్రిక ప్రచురించేవారు. విషయం పట్ల అవగాహనతో, ఆధారాలతో, పాఠకులు వాస్తవాలను గ్రహించి, అంగీకరించే రీతిలో 'మూక్నాయక్" పత్రికను ఆయన నిర్వహించారు. అంటరానితనం నిర్మూలన, సంఘసంస్కరణ మీద జరుగుతున్న చర్చలు, వాద ప్రతి వాదాలు ఈ పత్రికలో ప్రచురించేవారని ఇలా అంబేద్కర్ పలు పత్రికలకు సంపాదకుడిగా పని చేశాడని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్.. దాడి కోసమేనా



భారత్ బంగ్లాదేశ్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు క్రమంగా పెరుగుతున్నాయి. అందుకు బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ TB-2 కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమేనని చెప్పవచ్చు. బంగ్లాదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగింది. ఈ ప్రాంతం భారతదేశంలో చాలా సున్నితమైనదిగా పరిగణించబడుతుంది. టర్కియే %బీ%-2 డ్రోన్ చాలా శక్తివంతమైనది. ఇది దాడి చేయడమే కాకుండా, గూఢచర్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు వేగంగా మారుతున్నాయి.

**కారణమిదేనా..**

ఈ డ్రోన్‌లను బంగ్లాదేశ్‌లో 67వ సైన్యం నిఘా కార్యకలాపాల కోసం వినియోగిస్తున్నారని చెబుతున్నారు. బంగ్లాదేశ్ రక్షణ అవసరాల కోసం మోహరింపు అని చెప్పినప్పటికీ, ఆధునాతన డ్రోన్‌లను సున్నితమైన ప్రాంతంలో ఉంచడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరతను ఉపయోగించుకుని పలు ఉగ్రవాద గ్రూపులు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు భారత్‌లోకి చొరబడుతున్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. హసీనా బహిష్కరణ తరువాత, సరిహద్దు ప్రాంతాలలో భారతదేశ వ్యతిరేక అంశాలు కూడా పెరిగాయి. దీంతోపాటు రాజకీయ అస్థిరత నేపథ్యంలో భారత సరిహద్దుల దగ్గర అధునాతన UAV విస్తరణ, అధిక నిఘా అవసరమని ఓ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి పేర్కొన్నారు.

**భారత్ అప్రమత్తం..**

బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం అయ్యాయి. సరిహద్దుల్లో తాజా డ్రోన్ విస్తరణలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాలలో కౌంటర్ డ్రోన్ కార్యకలాపాలను కూడా తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో పరిస్థితిని తెలుసుకునేందుకు భారతదేశం గూఢచార భాగస్వామ్య యంత్రాంగాలను కూడా ఉపయోగిస్తోంది. అయితే ఇలాంటి దుందుడుకు చర్యలపై తాము అప్రమత్తం అయ్యామని భారత అధికారులు చెబుతున్నారు.

**ఈ దేశాల్లో కూడా**

రక్షణ వ్యవహారాల వెబ్‌సైట్ %ఐ=ఔ% భారత సరిహద్దు సమీపంలో %బీ%2 డ్రోన్‌ని మోహరించడం గురించి సమాచారాన్ని ఇచ్చింది. సోషల్ మీడియాలో ఇలాంటి అనేక పోస్ట్‌లు వెలుగులోకి వచ్చాయి. అందులో భారత సరిహద్దు సమీపంలో %బీ% 2 మోహరించబడిందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ %ఫ్రీఎఅవ% నుంచి 12 %బీ%-2 డ్రోన్‌లను కొనుగోలు చేసింది. వాటిలో ఇప్పటికే 6 అందుకుంది. ఈ డ్రోన్‌లను ఇప్పుడు బంగ్లాదేశ్ వైమానిక దళం ఎగురవేస్తోంది. వీటిని సరిహద్దులో గూఢాచర్యం, నిఘా కోసం ఉపయోగిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో పాటు ఈ కిల్లర్ డ్రోన్‌ను భారతదేశం, మరో రెండు పొరుగు దేశాలైన పాకిస్తాన్, మాల్దీవులు కూడా కొనుగోలు చేశాయి.

**ప్రతిదీ నాశనం**

పాకిస్తాన్ ఇటీవల తన స్వదేశీ బురాక్ ఎయిర్‌ను ఉపరితల క్షిపణిని బైరక్టార్ %బీ%2 డ్రోన్‌కు అమర్చింది. ఈ డ్రోన్‌ను ప్రపంచంలోని 33 కంటే ఎక్కువ దేశాలు ఉపయోగిస్తున్నాయి. ఈ డ్రోన్ ఉక్రెయిన్ నుంచి అర్మేనియా, అజర్‌బైజాన్ వరకు జరిగిన యుద్ధాలలో తన బలాన్ని నిరూపించుకుంది. ఆ తరువాత బంగ్లాదేశ్ సైన్యం కూడా ఈ %బీ%2 డ్రోన్ కోసం టర్కీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై సంతకం చేసినప్పుడు, ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ షేక్ హసీనా ప్రధానిగా ఉన్నారు.

### ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక..

# రష్యాలో జల ప్రవేశం



**కాలినిన్‌గ్రాడ్:** భారతీయ నౌకాదళంలోకి కొత్త యుద్ధ నౌక వస్తోంది. ఐఎన్ఎస్ తుషిల్ డిసెంబర్ 9న నేవీలో కలవనున్నది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో ఆ నౌకను జలప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటున్నారు. క్రివాక్-3 క్లాస్ ఫ్రిగేట్‌కు చెందిన అప్‌గ్రేడ్ వర్షన్ ఐఎన్ఎస్ తుషిల్ . 1135.6 ప్రాజెక్టులో భాగంగా ఈ యుద్ధనౌకలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి ఆరు నౌకలు సర్వీసులో ఉన్నాయి. మూడు తల్వార్ క్లాసు, మరో మూడు టెగ్ క్లాసు షిప్‌లు ఉన్నాయి. తల్వార్ క్లాసు నౌకలను సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని బాల్టిస్కీ షిప్‌యార్డులో, మిగితా మూడు కాలినిన్‌గ్రాడ్‌లోని యాంటర్ షిప్‌యార్డులో తయారు చేశారు. అయితే ఇదే సిరీస్‌కు చెందిన ఏడవ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తులసి. ఈ యుద్ధ నౌక తయారీ కోసం 2016లో రోసోబోరన్ ఎక్స్‌పోర్ట్, ఇండియన్ నేవీ, భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఐఎన్ఎస్ తుషిల్ 125 మీటర్ల పొడువు.. 3900 టన్నుల బరువు ఉంది. రష్యా, ఇండియన్ టెక్నాలజీతో దీన్ని తయారు చేశారు. కొత్త డిజైన్‌తో ఆ నౌకకు స్టీల్త్ ఫీచర్లను ఇచ్చారు. భారత నేవీ స్పెషలిస్టులు, సెవిరినోయి డిజైన్ బ్యూరో నిపుణులు దీన్ని డిజైన్ చేశారు. 33 శాతం మేడిన్ ఇండియా పరికరాలను వాడారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కెల్ట్రన్, నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ టాటా, ఎల్‌కోమ్ మెరైన్, జాన్సన్ కంట్రోల్ ఇండియా సంస్థలు పరికరాలను తయారు చేశాయి.

## మరిపెడ లో బాబాసాహెబ్ కు ఘన నివాళులు




**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 06:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దార్శనీకుడు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లో ఘనంగా నిర్వహించి, వారికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల నుండి అగ్రగామిగా ఎదిగి అందరికీ ఆదర్శనీయులయ్యారని,అంబేద్కర్ అందరివాడని, భారత రాజ్యాంగ నిర్మాణంలో భారత నవ సమాజ నిర్మాణంలో వారు చేసిన సేవలు మరువలేమని ఆయన దూరదృష్టి వలననే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, రమేష్ రెడ్డి, శౌరి, ప్రసాదరావు, జహేదా బేగం, సురేష్, బాబురావు, సుధా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## అడ్డ గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా మేకల పవన్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి 06:** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అడ్డ గూడూరు మండల కేంద్రానికి చెందిన మేకల పవన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా ఎంఎల్ఏ మందుల సామేల్ మేకల పవన్ ను అభినందించి యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం పని చేయాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు కో పరేటివ్ బ్యాంక్ చైర్మన్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి నాయకులు జోజీ, ఇటికల చిరంజీవి, బాలెంల సాగర్, మంటి పెల్లి గంగయ్య,బాలెంల సురేష్, బాలెంల జనార్ధన్,బాలెంల నరేష్, బాలెంల మహేందర్, మందుల సోమన్న,పోల్ పాక ఉపేందర్ ,బాలెంల జీవన్, ఉడుగు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం ఎమ్మెల్యే మందుల సామేలు




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 06:** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పిలుపునిచ్చారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు. సొంత మండలం అయిన అడ్డ గూడూరు మండలాన్ని అభివృద్ధి చేసి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామన్నారు. అంతకు ముందు ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి గురించి చెబుతూ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి నిమ్మనగోటి జోజి, వల్లంబట్ల రవీందర్,కూరాకుల యాదగిరి బాలెంల విద్యాసాగర్ గూడెపు పాండు బైలికి వెంకన్న మంటి పెల్లి గంగయ్య సుక్క యాదగిరి బాలెంల సురేష్ మేకల పవన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 06:** మెట్ పల్లి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జువ్వాడి భవనం లో జువ్వాడి నర్సింగ్ రావు కృష్ణారావు ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు జెట్టి లింగం తిప్పి రెడ్డి అంజి రెడ్డి, మార్గం గంగాధర్, ఇల్లెందుల రమేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యమ రాజయ్య జాకీర్ పొన్నాల ఎల్లేష్ బుర్ర మహేందర్ ప్రసాదు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 06:** మెట్ పల్లి పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవం లో భాగంగా శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శాస్త్రి చౌరస్తా ఫౌంటేన్ లో నేషనల్ హైవే రోడ్డులో డివైడర్ పై పూల మొక్కలను డిజైన్ మొక్కలను నాటారు , ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఇంచార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com